విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA




హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట ఫిబ్రవరి 4 జనవరి 2025 పేజీలు : 4 వెల : 2.00

## తెలంగాణలో కొత్తగా 1026 కి.మీ'కవచ్'పనులు





సికింద్రాబాద్ కేంద్రంగా 'కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్'ఏర్పాటు చేయబోతున్నట్టు రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ తెలిపారు. తెలంగాణలో వంద శాతం రైల్వేలైన్ల విద్యుదీకరణ పూర్తయిందని వివరించారు. రూ. 41,677 కోట్ల పనులు జరుగుతున్నాయని తెలిపారు. కొత్త ప్రాజెక్టులపై ఎప్పటికప్పుడు ప్రకటన ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో రైల్వేల అభివృద్ధికి 5,337 కోట్ల రూపాయలు కేటాయించినట్టు చెప్పారు.రైలు ప్రమాదాల నివారణపై ప్రధానంగా కేంద్రం దృష్టి పెట్టింది. ఇటీవల పలుచోట్ల రైళ్లు ఢీకొనడం, పట్టాలు తప్పడం ఘటనల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. పట్టాల పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయడానికి ఉద్దేశించిన కవచ్ టెక్నాలజీపై ఈ సారి కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఈ క్రమంలో రాష్ట్రంలో 1026 కిలోమీటర్ల మేర కవచ్ పనులు చేపడుతామని అశ్విన్ వైష్ణవ్ వెల్లడించారు. 2026లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు.మరిన్ని వందే భారత్ రైళ్లు తెలంగాణ నుంచి ప్రస్తుతం ఐదు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయని వాటిని పెంచనున్నట్టు తెలిపారు. పేద వర్గాల కోసం నమో భారత్ రైళ్లను నడుపుతున్నామని అన్నారు. త్వరలో దేశమంతా దాదాపు 50 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు తీసుకురానున్నామని, వీటి ద్వారా పేదలకు ఎక్కువగా లబ్ధి కలుగుతుందని వివరించారు. 100 అమృత్ భారత్ రైళ్లు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. 1000 కి.మీ వరకు 450 రూ ప్రయాణించేలా నాన్ ఏసీలో అమృత్ భారత్ రైళ్లు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

## చిన్నపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న చిప్స్



వివిధ రకాల పేర్లతో నాణ్యతలేని చిప్స్ ప్యాకెట్స్ దందా అడ్డూఅదుపు లేకుండా యథేచ్ఛగా కొనసాగుతుంది. కిరాణా షాపుల్లో కొత్త కొత్త పేర్లతో నాణ్యతలేని చిప్స్ ప్యాకెట్స్ అమ్ముతూ చిన్నపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండల ప్రజలు వాపోతున్నారు.ధనార్జనే ధ్యేయంగా హోల్ సెల్ వ్యాపారస్తులు ప్రతి గ్రామగ్రామాన ప్రైవేటు వాహనాలలో రవాణా చేస్తూ కిరాణా దుకాణదారులకు ఎటువంటి తయారీ తేదీలు లేకుండా, కంపెనీ అడ్రస్ లేని చిప్స్ ప్యాకెట్స్ అమ్ముతూ అమాయక ప్రజలకు అంటగడుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ధనార్జనే ధ్యేయంగా హోల్ సెల్ వ్యాపారస్తులు నాణ్యతలేని చిప్స్ ప్యాకెట్స్ అమ్ముతూ ప్రజల ఆరోగ్యంతో మాకేంటి ? మాకు మా దందా నడవాలి, డబ్బు కావాలి అన్నట్లు ఉంది వారి వ్యవహార శైలి. వివిధ రకాల పేర్లతో నాణ్యతలేని చిప్స్ ప్యాకెట్స్ తిని చిన్న పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేయరా అని ప్రజలు వాపోతున్నారు. నాణ్యత లేని చిప్స్ ప్యాకెట్స్ దందా అధికారులకు తెలిసే జరుగుతుందా లేదా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా అని, నాణ్యతలేని చిప్స్ ప్యాకెట్స్ ను నియంత్రించాలని వివిధ గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.

# వసంత పంచమి..
## కుంభమేళాకు పోటెత్తిన భక్తులు



ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో నేడు వసంత పంచమి సందర్భంగా అమృతస్నానాలకు భక్తులు క్యూ కట్టారు.సోమవారం తెల్లవారుజాము నుంచే త్రివేణీసంగమంలో పెద్ద ఎత్తున భక్తులు పుణ్యస్నానాలు చేస్తున్నారు. వసంత పంచమిని పురస్కరించుకొని సోమవారం 4 కోట్ల నుంచి 6 కోట్లమంది జనం రానున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.మౌనీ అమావాస్య రోజున చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన నేపథ్యంలో కుంభమేళా ప్రాంతంలో భద్రతను మరింత పటిష్టం చేశారు. మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. అటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెల్లవారుజామున 3.30 గంటల నుంచే పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఉదయం 6 గంటల్లోపే కొంతమంది అఖాడాలు అమృతస్నానాలు ఆచరించారు. నాగసాధువులు కూడా రానున్నారు.త్రివేణీ సంగమం వద్ద భక్తులపై హెలికాప్టర్లతో పూలవర్షం కురిపించారు. తెల్లవారుజామున 4 గంటల వరకు 16.58 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా.. ఇప్పటివరకు 34.97కోట్ల మంది పుణ్యస్నానాలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. 144ఏళ్లకోసారి వచ్చే ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది.

## దర్గాను కూల్చేందుకు వెళ్లిన అఘోరీ
# అడ్డుకున్న పోలీసులు




వేములవాడ రాజన్న ఆలయంలోని దర్గాను కూల్చివేస్తానన్న అఘోరీ తన శపథం నెరవేర్చుకోవడంలో విఫలమైంది. ఆలయం వైపు బయలుదేరిన అఘోరీని తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులో పోలీసులు ఆపివేశారు.దాంతో దర్గాను కూల్చేవేయాలన్న ఆమె ప్రయత్నం విఫలమైంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజన్న ఆలయంలోగల దర్గాను కూల్చివేస్తానని ఇటీవల అఘోరీ హెచ్చరించారు. ఫిబ్రవరి 3న రాజన్న సన్నిధికి వస్తానని, దర్గాను కూల్చివేస్తానని అఘోరీ ముందే చెప్పారు. దాంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వేములవాడ పట్టణానికి నలువైపులా మోహరించారు. జిల్లెల్ల గ్రామం వద్ద ఆమెను అడ్డుకున్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## ఉత్తర తెలంగాణ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లు షురూ




మెదక్– నిజామాబాద్–కరీంనగర్– ఆదిలాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు సోమవారం నామినేషన్ల పర్వం ప్రారంభమైంది.తొలి రోజే తొమ్మిది మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో గ్రాడ్యుయేట్ స్థానానికి ఆరుగురు, టీచర్ స్థానానికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇందులో ఇద్దరు అభ్యర్థులు గ్రాడ్యుయేట్, టీచర్స్ స్థానానికి రెండిట్లోనూ నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 13 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థుల నుంచి ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన ఛాంబర్‌లో నామినేషన్లు స్వీకరించారు.అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ తర్వాత కలెక్టర్– ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి మీడియాతో మాట్లాడుతూ గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు తాను రిటర్నింగ్ అధికారిగా, వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ నెల 3 నుండి 10 వరకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. 8, 9 తేదీల్లో ప్రభుత్వ సెలవులు ఉ ండడం వల్ల నామినేషన్లు స్వీకరణ జరగదని, ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు చెప్పారు. ఈనెల 11న నామినేషన్ల పరిశీలన,13 న నామినేషన్ల ఉ పసంహరణ ఉంటుందని, 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వారి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి కూర రఘోత్తంరెడ్డి, చాలిక చంద్రశేఖర్ ఒక్కొక్క సెట్ నామినేషన్, సిలివేరు శ్రీకాంత్ రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతితో పాటు డిఆర్ఓ వెంకటేశ్వర్లు, పవన్ కుమార్ ఆర్డిఓ కే మహేశ్వర్, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# కులగణన రిపోర్టు ఆమోదయోగ్యం కాదు



**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 03(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో బీసీ జనాభాను తక్కువ చేసి చూపించటం అశాస్త్రీయం ఆమోదయోగ్యం కాదని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ ద్వారా తెలియజేసినారు. బాలసముద్రంలో బిసి జాక్ జిల్లా చైర్మన్ దారబోయిన సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ కులగణన రిపోర్టులో బీసీలను 46.25 శాతంగా చూపించటం అంటే బీసీల వాస్తవిక లెక్కలను మరుగుపరచటమే అని అభిప్రాయపడినారు. 2015 లో జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలు 51 శాతం ఉన్నారని చెబితే పది సంవత్సరాల తర్వాత పెరగాల్సిన బీసీ జనాభా 46 శాతానికి ఎలా తగ్గింది అని ప్రశ్నించారు. రాష్ట్ర జనాభా 4.10 కోట్లుగా ఉంటే సర్వే రిపోర్ట్ లో మాత్రం రాష్ట్ర జనాభా 3.54 కోట్లుగా చూపించారు అంటే రాష్ట్రంలో జనాభా తగ్గినట్లుగా బీసీ జనాభా శాతం తగ్గినట్లుగా చూపించటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మైనార్టీ బీసీ లతో కలిపి రాష్ట్రంలో బీసీ జనాభా 62 శాతంగా ఉంటే సర్వేలో మాత్రం 56 శాతంగా చూపించటం బీసీలకు నష్టం చేయటమే కాబట్టి సమగ్రంగా లేని కులగణన రిపోర్టును వ్యతిరేకిస్తున్నాం పున:సమీక్ష చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రజక సంఘం నేత నూతనకంటి ఆనందం, ఎదునూరి రాజమౌళి,ఎంబీసీ నాయకులు పాలడుగుల సురేందర్,చిన్నాల యశ్వంత్ యాదవ్, ఎర్రబొజ్జు రమేష్, దాడబోయిన శ్రీనివాస్, వినయ్ చారి,రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పదవీ విరమణ సహజం అన్వర్ ఖాన్ సేవలు మరువలేనివి



**లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధు చారి)** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని డిడి రవీందర్ గౌడ్ అన్నారు.ఆదివారం లక్షెట్టిపేట పట్టణంలోని ఎస్సి బాలుర వసతి గృహం లో వాచ్మెన్ గా విధులు నిర్వహిస్తున్న అన్వర్ ఖాన్ పదవి విరమణ పొందారు.ఎస్సీ బాలురు వసతి గృహంలో వారికి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డిడి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమన్నారు.ఇంతకాలం వాచ్మెన్ గా విధులు నిర్వహించిన అన్వర్ ఖాన్ పదవి విరమణ పొందడం గొప్ప విషయం అన్నారు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు. అనంతరం పదవి విరమణ పొందిన అన్వర్ ఖాన్ లను పూలమాలలు వేసి శాలువలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డెన్లు రాజు, రాజగోపాల్,గోపాల్,కిషోర్ కుమార్,ధర్మానంద్ గౌడ్, శ్రీనివాస్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ నూతన టెంట్ హౌస్ ప్రారంభం..



**-వొల్లాల వెంకటేశం గౌడ్..**

**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 03 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్నపూర్ణ టెంట్ హౌస్ మరియు,లైటింగ్,పూల పందిర్లు పెండ్లిలకు సంబంధించిన డెకరేషన్ మరియు అన్ని రకాల కార్యక్రమాలకు సంబంధించిన పరికరాలతో సోమవారం రోజున వొల్లాల వెంకటేశం గౌడ్ నూతనంగా ఏర్పాటు చేశారు.ఈ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వాణినికేతన్ హైస్కూల్లో వసంత పంచమి వేడుకలు



**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 03 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ హైస్కూల్లో వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి.పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.చదువుల తల్లి సరస్వతి దేవి కటాక్షంతో విద్యార్థులందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపల్ శ్రీనిధి,ఉపాధ్యాయులు శ్రీనివాస్,సంతోష్,రాజు,రమేష్,తిరుపతి,రాజు,శోభ,లావణ్య,సునంద,కళ్యాణి, మౌనిక,జలజ,శాంత,పద్మ,రేణుక,స్వాతి,మహాలక్ష్మి, షమీమాలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించాలి



**-ప్రజావాణికి 71 దరఖాస్తులు...**

**-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య...**

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 03(మనవార్త ప్రతినిధి):**జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజావాణిలో ప్రజలు అందజేసిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం 71 దరఖాస్తులు అందజేశారని తెలిపారు.అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 71 దరఖాస్తులు అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గణేష్, ఆర్డీవో నారాయణ, డిఆర్డిఓ మేన శ్రీను, జడ్పీ సీఈఓ విద్యాలత, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల, విద్యార్థినీల భద్రతకు భరోసా కల్పిస్తున్న జిల్లా షీ టీం, పోలీస్ అక్క



**-జిల్లాలోని విద్యాసంస్థలలో,మహిళలు పని చేసే ప్రదేశాల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు...**

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్....**

**రాజన్న సిరిసిల్ల ఫిబ్రవరి 03 (మన వార్త ప్రతి నిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

జిల్లాలో మహిళల ,విద్యార్థుల రక్షణయే లక్ష్యంగా ఏర్పాటు చేసిన షీ టీం, పోలీస్ అక్క లు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మహిళ చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ , పోక్సో, ర్యాగింగ్, ఈవ్ టీసింగ్,వేధింపులకు గురైతే ఎవరిని సంప్రదించాలి అనే మొదలగు అంశాలపై అవగాహన కల్పిస్తూ మహిళల,విద్యార్థినీల భద్రతకు భరోసా కల్పించడం జరుగుతుంది.గడిచిన నెల రోజుల వ్యవధిలో పోలీస్ అక్క అనే కార్యక్రమం ద్వారా జిల్లాలోని విద్యాసంస్థలలో 134 అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లాలో విద్యార్థిని,మహిళలను వేధిస్తున్న ఆకతాయిలపై 03 కేసులు,08 పెట్టి కేసులు నమోదు చేసి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి లేదా పోలీస్ అక్కకు ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలుఅపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో పరిచమయ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడైన లైంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు,విధ్యార్థునులు,బాలికలు మౌనంగా ఉండకుండా, ధైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 లేదా మీ పరిధిలోని పోలీస్ అక్కకు పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.జిల్లాలో విద్యాసంస్థల వద్ద షీ టీం ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి బైక్ లపై ట్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ విద్యార్థినులకు ఇబ్బందులు గురి చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# పరకాల మండల ఎంఈఓ ఆఫీసులో మెసెంజర్ పోస్టు పై కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు



**ఫిబ్రవరి03బీ హన్మకొండ జిల్లాబీ పరకాల మండలంబీ(మన వార్త ప్రతినిధి రమేష్)**

ఈరోజు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్ మాట్లాడుతూ మెసెంజర్ పోస్ట్ కోసం పరకాల ఎంఈఓ ఓకే పత్రికలో వేయడం జరిగింది.మరుసటి రోజు వెళ్లి అప్లికేషన్ పెట్టుకుందామని నిరుద్యోగ యువతి, యువకులు వెళ్లి అప్లికేషన్ పెడదామని వెళ్తే ఆఫీసులో ఉన్న సిబ్బంది మాకు ఎలాంటి అప్లికేషన్ మేము తీసుకోవడం లేదు అన్నారు. ఎంఈఓను మేము అడుగుతే అప్లికేషన్స్ మేము తీసుకున్నాము అని మాకు చెప్పారు. మీరు తీసుకున్న అప్లికేషన్స్ చూపించండి అని మేము అడుగుతే మీకు మేము చూపెట్టము అని పై ఆఫీసర్లకు పంపాము అని చెబుతున్నారు.పోస్టుపై కలెక్టర్ వెంటనే స్పందించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తక్షణమే కలెక్టర్ గారు విచారణ చేసి నిరుద్యోగ యువతి, యువకులకు న్యాయం చేయాలని కళ్యాణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు బొక్కలపాటి సాల్మన్ రాజ్ పాల్గొన్నారు.

# వలిగొండ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**-ధరణి పై ఎమ్మార్వో తో సమీక్ష..**

**-పెండింగ్ లో అప్లికేషన్ లను వెంటనే పరిష్కరించాలి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**


యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు. ఈ సందర్భంగా ధరణి పై ఎమ్మార్వో తో సమీక్ష నిర్వహించారు. సిబ్బంది తో మాట్లాడి పెండింగ్ లో అప్లికేషన్ లు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్ లను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించడం జరిగింది. సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని ఆదేశాల జారీ చేశారు. కోర్ట్ రిజిస్టర్ ని పరిశీలించారు. రిజిస్ట్రేషన్ లను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. కుల ధ్రువీకరణ మరియు సేవలను వెంటనే పరిష్కరించాలి. కళ్యాణ లక్ష్మి మరియు షాదిముబారక్ వంటి సేవలను వెంటనే పరిష్కరించాలన్నారు. సిబ్బంది తో మాట్లాడి పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.మీసేవ దరఖాస్తులు వెంట వెంటనే పరిష్కరించాలి. ఎమ్మార్వో కు కార్యాలయ సిబ్బందికి సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్ల కొరకు కొత్త దరఖాస్తు కేంద్రాలు..




**మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 3 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కొత్త దరఖాస్తులు మరియు ఫిర్యాదులు స్వీకరించు కేంద్రంలు జిహెచ్ఎంసి నిర్వహిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం తొలి దశలో ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఏదైనా తప్పిదాలు ఉంటే ప్రతి ఒక్క డివిజన్లో 133 డివిజన్ మచ్చ బొల్లారం. 134 డివిజన్ అల్వాల్ 135 డివిజన్ వెంకటాపురం లలో ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు.గృహజ్యోతి.గ్యాస్ సబ్సిడీ.ఏదైనా తప్పిదాలు ఉంటే మీ యొక్క ఆధార్ కార్డు.రేషన్ కార్డ్. ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకున్న మొబైల్ నెంబర్ తీసుకొని వెళ్తే సరిచేసి మీ యొక్క ఫోన్ నెంబర్ ద్వారా ఓటిపి వెళ్తుంది ఆ యొక్క ఓటీపీ నెంబర్ అధికారి చెప్పుతే ఏదైనా తప్పిదాలు ఉంటే సరి చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు.

# ప్రజావాణి లో అపూర్వ చౌహాన్ ను కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..



**మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 3 మన వార్తా జిల్లా ప్రతినిధి అంతోని** : అల్వాల్ సర్కిల్ పరిధిలోని మూడు డివిజన్ల సమస్యల పై స్థానిక ప్రజలు, కార్పొరేటర్లు మరియు బి.ఆర్.ఎస్ నాయకులతో కలిసి కూకట్ పల్లి జోనల్ కమిషనర్ కారాయలంలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో జడ్సి అపూర్వ చౌహాన్ ను కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ఏడు జెఎసి కాలనీల తీవ్రమైన డ్రైన్ ఔట్ లెట్ సమస్య, మంచినీటి సమస్యలు పరిష్కరించకుండా అధికారులు అవలంబిస్తున్న తీరును జడ్సీ సమక్షంలోనే ఎండగట్టిన ఎమ్మెల్యే, కనీస సౌకర్యాలు కలిపించకుండానే బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి అదికారులు అనుమతులివ్వడంతో, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక భారీ అపార్ట్ మెంట్ల నుండి వస్తున్న మురుగు ఈ ఏడు జేఏసీ కాలనీలలోకి చేరడంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారి ప్రజలు తీవ్ర ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని, అధికారులు మాత్రం యదేచ్ఛగా లంచాలు తీసుకుని అనుమతులిస్తున్నారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డ ఎమ్మెల్యే, అల్వాల్ ఇందిరా గాంధీ సర్కిల్ వద్ద జంక్షన్ అభివృద్ధిలో కూడా జాప్యం చేస్తున్నారని, అదేవిధంగా అక్రమ కట్టడాల పై చర్యలు తీసుకోవలసిన అధికారులు పట్టించుకోకుండా అధికార పార్టీ నాయకుల మెప్పు కోసం పాకులాడుతు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని , స్థానిక అల్వాల్ డిప్యూటీ కమిషనర్ పూర్తిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలా మారిపోయి ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడుతూ, విచ్చలవిడిగా లంచాలు తీసుకుంటూ ప్రజా సంక్షేమాన్ని గాలి కొదిలేశాడని,మరో పక్క ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతుంటే, అధికారులు మాత్రం దున్నపోతు మీద వర్షం పడ్డట్లువ్యవహరిస్తున్నారంటూ పరిస్థితిలో మార్పు ప్రజలతో కలిసి అల్వాల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట భారీ ధర్నాకు దిగుతానని,ఎమ్మెల్యే హెచ్చరించడంతో స్పందించిన జోనల్ కమిషనర్ త్వరలోనే స్వయంగా తనే అల్వాల్ సర్కిల్ పరిధిలోని పర్యటించి సమస్యలన్నీ పరిష్కరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ యం.బి.సి.డెవలప్మెంట్ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి,సబితా అనిల్ కిషోర్ గౌడ్, సీనియర్ నాయకులు డోలి రమేష్,ఢిల్లీ పరమేశ్,లక్ష్మణ్ యాదవ్,అనిల్ కిషోర్, వెంకటేష్ జావేద్ యాదవ్,సందీప్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సతీష్, సురేష్,హనుమాన్ చారి,తదితరులు ఉన్నారు.

## కిడ్స్ కాన్వెంట్ స్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు




**వేములవాడ ఫిబ్రవరి 03 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ: కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు నిర్వహించారు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి సరస్వతి దేవి పూజలు నిర్వహించారు నూతన చిన్నారుల అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అందరికీ విద్యాబుద్ధులు, జ్ఞానము సరస్వతీ దేవిప్రసాదించాలనిఉపాధ్యాయులు కోరుకున్నారు అలాగే చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు సరస్వతి మాత భక్తి యొక్క పాటలు, శ్లోకాలు పాడారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపియా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మూడు జిల్లాల మహాసభను విజయవంతం చేయండి




**-ఈనెల 9న వేములవాడలో మహాసభ..**

**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 03 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యూ జె హెచ్ 143 మూడు జిల్లాల మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా,వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ ఇల్లంతకుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బోల్లం పరశురాములు పిలుపునిచ్చారు. ఈనెల 9న వేములవాడ పట్టణంలోని మహాదేవ్ కళ్యాణ మండపంలో మహాసభను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్,రాజన్న సిరిసిల్ల,జగిత్యాల జిల్లాలకు చెందిన జర్నలిస్టులు మహాసభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా వర్కింగ్ ప్రెసిడెంట్ కూలిపాక నరసయ్య ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ మండల అధ్యక్షుడు బొల్లం పర్శరాం,మరియు సభ్యులు గుర్రాల మోహన్,బట్టు శ్రీనివాస్,దొడ్ల దేవేందర్,చేరాల రాజు,జంగిటి శ్రీనివాస్,పైడి రాజు,కోలాపురం మహేష్,ఎండి సలీం,శనిగరం అనిల్,బత్తిని ఆంజనేయులు,న్యాలం చందు,లతోపాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## 56 వ డివిజన్ కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్ రావు సన్మానం



**కరీంనగర్, ఫిబ్రవరి 03( మన వార్త ప్రతినిధి):**56వ డివిజన్ కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్ రావు పదవీకాలం ముగిసిన సందర్భంగా భాగ్యనగర్ కాలనీవాసులు సోమవారం ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి పనులకు కృషి చేసిన వ్యక్తి , స్నేహశీలి మృదుస్వభావి అయిన వంగపల్లి రాజేందర్ రావు ను సన్మానించడం మా కాలనీవాసుల అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. కాలని వసూలకు ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందించి నేనున్నానని, కాలని వసూల కష్టాన్ని తన కష్టంగా భావించే వ్యక్తి వంగపల్లి రాజేందర్ అని తెలిపారు. అభివృద్ధికి మారుపేరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్రా నరొత్తం రెడ్డి,దొగ్గలి శ్రీధర్ , వాయిల రాజ్ కుమార్,దుంపట్ట పల్లి శివకుమార్,మాధవరపు నరేందర్,ఆసం పెల్లి అనిల్ కుమార్,ఎన్ సాయి విష్ణు,డి. శివకుమార్ కాలని ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకై లక్షల డప్పులు వేల గొంతులు



**ఫిబ్రవరి 3 మన వార్త ప్రతినిధి**

**-హైదరాబాద్ లో కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయండి...**

కద్తాల్ మండల కేంద్రంలో మూడు దశాబ్దాల కాలం నుండి ఎస్సీ వర్గీకరణ కొరకై ఉద్యమిస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ ఎస్సీ వర్గీకరణ అమలుపై లక్షల డప్పులు, వేల గొంతుకల కార్యక్రమం గోడ పత్రికను కద్తాల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కద్తాల్ పట్టణ అధ్యక్షుడు కంబాలపల్లి శ్రీకాంత్,తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి లతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఆగస్టు 1.2024న సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ చేసుకునే సంపూర్ణ అధికారం రాష్ట్రాలకే ఇచ్చినప్పటికిని ఇట్టి విషయంలో అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ దేశంలోనే అందరికంటే ముందు అమలు చేస్తామని ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎస్సి వర్గీకరణ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని కోరారు. లక్షల డప్పులు వేల గొంతుకల ద్వారా వచ్చే గుండెచప్పుల్లను ప్రపంచానికి వినబడేలా చేసే ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెల్లంపల్లి మాజీ సర్పంచ్ కృష్ణయ్య, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు గురిగళ్ళ నరేష్, వగ్గు మహేష్, సిద్ది గారి రాజశేఖర్, పోతగల్ల మహేష్,వగ్గు రమేష్, సాయి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ లో గుర్తు తెలియని పురుషుని మృతదేహం



**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి** తేదీ 03-02-2025 సోమవారం రోజు మధ్యాహ్నం 12 గంటలకు ముందు వంగపల్లి రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నెంబర్ 2 పైన కిలోమీటర్ నెంబర్ 252/4-6 వద్ద కాలినడక వంతెనకు దగ్గరలో గుర్తు తెలియని పురుషుని మృతదేహం. వయసు అందాజా 55 సంవత్సరాలు చామన చాయ రంగు కలిగి ఉన్నాడు. తెల్లని చొక్కా , నల్లని గీతల ప్యాంటు తెలుపు ఎరుపు రంగు చలి కోటు ధరించియున్నాడు. ఎత్తు అందాజ 5"5" అడుగులు తెల్లని గడ్డం , జుట్టు కలిగి ఉన్నాడు. మృతునికి సున్తి చేసి ఉన్నందున మృతుడు ముస్లింలాగా ఉన్నాడు. ఎడమ చాతిపై మరియు కుడి ఛాతిపై పుట్టుమచ్చలు కలవు. ఇట్టి మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో భద్రపరచడమైనది. ఆచూకీ వివరాలు తెలిసినవారు భువనగిరి రైల్వే హెడ్ కానిస్టేబుల్ జె. కృష్ణారావు మొబైల్. 9848222169 , 8712568454 లకు సమాచారం ఇవ్వగలరు.

## పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవంన్ని నిర్వీర్యం చేస్తున్న అధికారుల పైన చర్య తీసుకోవాలని



**-ప్రజాసంఘాల ఆధవర్యంలో కలెక్టర్ కి వినతిపత్రం అందజేత...**

**రాజన్న సిరిసిల్ల ఫిబ్రవరి 03 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

అంటరానితనం నిర్మూలన ఎస్సీ ఎస్టీ అత్యాచారములను నిరోధించడానికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఏర్పాటు చేస్తున్నటువంటి పౌర హక్కుల దినోత్సవాన్ని అధికారులు గైహాజర్ కావడంతో వారి పైన చర్యలు తీసుకోవాలని గౌరవ కలెక్టర్ కి ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కదా కొన్ని సంవత్సరాలుగా ప్రతినెల 30న ఏర్పాటు చేస్తున్నటువంటి పౌర హక్కుల దినోత్సవం అధికారులు ఎవరూ హాజరవుతలేరని భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజలకు చేరేలా చేసి అంటరాని తనం కులవివక్ష వంటివి ఎలా దూరం చేయాలి,కులాల మధ్య సమన్వయం చేసేలా ,వారిలో చైతన్యం చేయాల్సిన అధికారులే ఇలా దుమ్మా కొట్టడం ఏంటని ప్రశ్నించారు, అలాగే విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కూడా ఎవరు హాజరు అవుతలేరని అలాంటి వారిని ఎందుకు కమిటీ లో తిన్నకున్నారని అన్నారు,వెంటే హా కమిటీని రద్దు చేసి నూతన కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు, ఇప్పటికి అయిన పౌర హక్కుల దినోత్సవం న్ని ప్రగఢ్బంధిగా అమలు చేసి నిర్లక్ష్య రాసులు అయిన దళిత గిరిజనుల హక్కుల పరిరక్షించేల చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఇరవెల్లి నాగరాజు, భీమ్ ఆర్మీ జిల్లా అద్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్, లంబాడ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్ , బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్, అంబేద్కర్ సంఘం యువజన సంఘం యూత్ అధ్యక్షులు మాసం సుమన్ , మరియు నాయకు నరేష్ ,స్వామి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించిన జిల్లా కోర్టు కార్యదర్శి మాధవి లత



**-ఆశ్రమంలోని వయోవృద్దులు ఇతర ఆశ్రీతులతో ఆమె ముఖాముఖి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి కార్యదర్శి వి. మాధవిలత , జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు , జిల్లా మానసిక ఆరోగ్య అధికారి డా. ప్రీతి స్వరూప్ కలిసి భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి సహృదయ వయోవృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమంలోని వయోవృద్దులు , ఇతర ఆశ్రీతులతో ముఖాముఖి జరిపి వారి సంక్షేమం , న్యాయ సహాయం అవసరాలు తెలుసుకొని తగు సలహాలనిలిచ్చారు. అలాగే ఆశ్రమ నిర్వాహకులకు ఆశ్రమ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలు , పాటించాల్సిన నిబంధనలపై తగు సూచనలు చేశారు. మనోన్యాయ్ లీగల్ సర్వీసెస్ యూనిట్ వ్యవస్థ ప్రత్యేకంగా రూపిందించినట్లు , ఈ వ్యవస్థ జాతీయ న్యాయ సేవ పథకం ప్రకారం న్యాయ సేవలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు భానుకుమార్ , సురేష్ గౌడ్ , ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## పారిపోయిన బంగారం వ్యాపారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు




**జహీరాబాద్, ఫిబ్రవరి 3 (మన వార్తా):** ప్రజల సొమ్మును కాజేసి పారిపోయిన బంగారు వ్యాపారాలను జహీరాబాద్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నట్లు జహీరాబాద్ పట్టణ పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఎస్ఐ కాశీనాథ్ పేర్కొన్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం వెలువలీ శేఖ్ సముదాని బాష, ఆతని ఇద్దరు కుమారులగు మహబూబ్ బాషా, ఆఫ్రిది బాష లు సుమారు 30 సంవత్సరాల నుండి జహీరాబాద్ పట్టణం హనుమాన్ మందిర్ రోడ్డులో ఎస్ఎండి జీవెల్లర్స్ సిల్వర్, మరియు బంగారం పని పేరున ఉన్న షాపులో బంగారం, వెండి వ్యాపారము చేస్తున్నారు. వినియోగదారుల ఆర్డర్ ప్రకారము వారి వద్ద నుండి డబ్బులు, బంగారం తీసుకోని వారు చెప్పిన విధంగా బంగారు ఆభరణములు తయారు చేసి ఇస్తూంటారు. గత రెండు సంవత్సరాల నుండి వినియోగదారుల నుండి బంగారం, డబ్బులు తీసుకోని సముదాని బాషా యొక్క బావమరిది అగు మహ్మద్ ఖాన్ తో కలసి డబ్బులను వారి జల్సాలకు వాడుకోని, వారి యొక్క షెట్టర్ (షాపులు) అమ్మి కొంత మంది వినియోగదారులకు ఇచ్చి, మిగత వారికి డబ్బులు ముంచాలనే ఉద్దేశముతో కుటుంబం సమేతంగా వరంగల్ కు పారిపోయారు. వారి ఇంటి సామాన్లు తీసుకోడానికి ఈ రోజు జహీరాబాద్ కు రాగ, డిఎస్పీ రాంమోహన్ రెడ్డి ఆదేశాను మేరకు, జహీరాబాద్ పట్టణ సిఐ యస్ శివలింగం అద్వర్యంలో పట్టణ ఎస్ఐ యం కాశీనాథ్, పోలీసు సిబ్బంది కలిసి నేరస్థులగు మహబూబ్ బాషా, అఫ్రిది బాషా మరియు సముదాని బాష లను చాక చక్యంగా పట్టుకుని అరెస్టు చేసి, వారి వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు స్వాదీన పర్చుకున్నారు. ప్రజల వద్ద నుండి సుమారు 80,00,000 (ఎనబై లక్షల రూపాయల వరకు) ఎగోట్టి పారిపోయిన నిందితులను అదుపులోకి తిసుకొన్నందున, వారి బాధితులు ఎవరైన ఉన్నచో జహీరాబాద్ పట్టణ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఎస్ఐ సూచించారు.

# కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దహనం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 03( మన వార్త ప్రతినిధి):**

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్షకు నిరసనగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి దక్కించారని ,బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు,8 మంది ఎంపీలు ఉండి కూడా తెలంగాణకు రూపాయి కూడా తేకపోవడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు. ఆర్ ఎస్ ఎస్ సూచనల లో రూపొందిన కేంద్ర బడ్జెట్ ప్రధాని మోడీ సమక్షంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చదివి వినిపించారని అన్నారు. ఇదీ పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు. నిర్మలా సీతారామన్ తెలుగు కవి అయినా గురజాడ అప్పారావు కవిత్వం దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని బడ్జెట్ మొదలు పెట్టి ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు నిధుల కేటాయింపుతో ముగించారని ధ్వజమెత్తారు. కేంద్రం బడ్జెట్ పేదరికాన్ని కాదు పేదల్ని నిర్మూలించే బడ్జెట్ అని ముమ్మాటికీ అర్.ఎస్.ఎస్ డైరెక్షన్‌లో నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంబానీ, అదానీ, కార్పొరేట్ల కోసమే అన్నట్టుగా ఉందని ఆరోపించారు. నాగపూర్‌లో ఉన్నటువంటి ఆర్.ఎస్.ఎస్ డైరెక్షన్ చేస్తే నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో చదివి వినిపించారని అన్నారు. తెలంగాణపై అత్యంత నిర్లక్ష్యంగా ఉన్న కేంద్ర బడ్జెట్ పై ఇక్కడి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ తెలంగాణ రాష్ట్రమే మీ అభివృద్ధి అజెండా అయితే ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకొని బడ్జెట్ పై ప్రధానిని కేంద్ర ఆర్థిక మంత్రిని పునరాలోచింప చేయాలని తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ ప్రజలు ఎంపీగా గెలిపించి, కేంద్ర మంత్రిగా బండి సంజయ్ కి అవకాశం కల్పిస్తే కనీసం కరీంనగర్ జిల్లాకు ఒక్క రూపాయి, ఒక్క నూతన ప్రాజెక్ట్ తేలేని అసమర్థుడు ఈ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహించడం కరీంనగర్ ప్రజల దురదృష్టం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి కరీంనగర్ కు ఏ ఐ ఐ ఎం సి తరహా వైద్య కళాశాల మరియు హాస్పిటల్ ఏర్పాటు చేయాలీ, కరీంనగర్ జిల్లాలో నవోదయా విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి, కరీంనగర్ జిల్లా కేంద్రంలో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి, కరీంనగర్ రైల్వే ప్రాజెక్టును వేగవంతం చేయాలి, ఎక్స్ ప్రెస్ హైవేలు అభివృద్ధి చేయాలి., నీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలీ తదితర అంశాలపై దృష్టి సారించి నిధులు కేటాయించేలా తెలంగాణ కేంద్ర మంత్రులు బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజ కొమురయ్య, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేభూషి అజయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజ్ కుమార్, శ్రీకర్, ఆకాష్, అరుణ్, సందీప్, రణదీర్, సంతోష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పానేం సురేష్ సేవలను గుర్తించి ఎమ్మెల్యే తెల్లం ఎంకట్రావ్ సన్మానం




**వాజేడు పిబ్రవరి 3 మనవార్త**
కరెంట్ శాఖలో పని చేస్తున్న ఎన్పిడీసిఎల్ ఆన్ మ్యాన్ పానేం సురేష్ తన సేవలను గుర్తించి ఏటూరు నాగారం ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా ప్రసంసా పత్రం ఇవ్వగా, భాద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం ఎంకట్రావ్ సురేష్ సేవలు తెలుసుకొని సన్మానం చేశారు. వాడబలిజ సేవాసంఘం తెల్లం వెంకట్రావు తో క్యాలెండరు ఆవిష్కరాన చేశారు. వాడ బలిజ వాడ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్ ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా తెల్లం వెంకట్రావు చేతులమిదిగా ఆవిష్కరణ జరిపగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ వాడబలిజ కులం ఎంతో ఆర్థికంగా వెనకబడి ఉన్నది మాకు కులానికి వచ్చే సదుపాయలు గౌర్నమెంట్ నుండి అందడం లేదు అని తెలియచేశారు. అదేవిధంగా కొన్ని రాష్టాల వారికీ కులం సర్టిఫికెట్ ఇవ్వడం లేదు అన్నారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు స్పందించి మీకు వచ్చే సదుపాలయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీ యొక్క సమస్య ను పరిష్కరించే విదంగా చూస్తాను అని అన్నారు. అదేవిదంగా ప్రజలకు అనువుగా ఉండి కరెంట్ శాఖలో మంచి పనులను చేసినా సేవలను గుర్తుంచి వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లె దేనర్జన్ రావు, వాడబలిజ సేవాసంఘం కోశాధికారి పానేం సురేష్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో గగ్గూరి రమణయ్య,తోట మల్లిఖార్జునరావు,గార ఆనంద్, గగ్గూరి రమేష్,తోట ప్రశాంత్,బొల్లె ఆదినారాయణ, అల్లి నరేష్,కొప్పుల నరసింహారావు,గార సాంబాశివరావు,గౌరారపు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, మంత్రులు, ఇంచార్జి చిత్రపటాలకు పాలాభిషేకం



**జమ్మికుంట, ఫిబ్రవరి 03( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో దళిత బంధు నిధుల విడుదలపై హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. హుజరాబాద్ నియోజకవర్గ పరిధిలోని దళిత బంధురాని రెండో విడత వారి కోసం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించి ముఖ్యమంత్రి కి విన్నవించారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి దళిత బంధు రెండో విడత నిధుల మంజూరికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేయడం పట్ల దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రణవ్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పింగిలి రమేష్ అడ్వకేట్, రాకేష్, పొన్నం చంద్రమౌళి, గిరవేన శ్రీనివాస్ యాదవ్, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, దళిత నాయకులు బూజునూర్ చంద్ , ఏక్ లింగయ్య, కుమార్, మచ్చ రామచంద్రం, పుల్లూరి కుమార్, రామస్వామి, పుల్లూరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ అధ్యక్షుడిగా ప్రతాప శ్రీనివాస్



**హుజురాబాద్,ఫిబ్రవరి 03( మన వార్త ప్రతినిధి):**
హుజరాబాద్ రైస్ మిల్ ఆపరేటర్ యూనియన్ మండల అధ్యక్షుడిగా ప్రతాప శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రైస్ మిల్ ఆపరేటర్ యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి మేక శ్రీనివాసు, కోశాధికారి సారంగపాణి, ఉపాధ్యక్షులుగా మొగిలి, రవి, కుమారస్వామి, కుర్ర శ్రీనివాసు, సంపత్ రెడ్డి, నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా ప్రతాప్ సురేష్, పల్లె శ్రీధర్, సమ్మయ్య, కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రతాప శ్రీనివాస్ మాట్లాడుతూ... రైస్ మిల్ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను యజమానులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆపరేటర్లకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలన్నారు. మిల్లులో పనిచేస్తున్న కార్మికులందరికీ ఆరోగ్య రక్షణ పరికరాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో రైస్ మిల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత..



**గంభీరావుపేట ఫిబ్రవరి 3 మన వార్త ప్రతినిధి**
రూ. 9వేలు అందజేత గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన దండ్ల నర్సింలు గతనేలా 27న అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ నిరుపేద కుటుంబానికి మన ఊరు మన నర్మాల వాట్సాప్ గ్రూప్ ఆర్థిక సహాయం అందజేసి ఆయన కుటుంబానికి అండగా నిలిచారు.

## లక్ష డప్పులువెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



**కల్వకుర్తి.ఫిబ్రవరి 3 మన వార్త ప్రతినిధి**
ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్నగర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. మబ్బు సాయన్న మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మార్పీఎస్ మాదిగ ఉద్యోగుల ఆధ్వర్యంలో డప్పులతో ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. తహసిల్దార్ కార్యాలయం నుంచి పాలమూరు చౌరస్తా వరకు డప్పులతో కదం తొక్కారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో నిర్వహించనున్న లక్ష డప్పులు వెయ్యి గొంతుకల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి చంద్రకాంత్ రెడ్డి బిజెపి నాయకులు బాబి నేరెడ్ల శేఖర్ రెడ్డి బీసీ సబ్ ప్లాన్ తాలూకా అధ్యక్షులు రాజేందర్ గోపాల్ మద్దతు పలికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ మాట్లాడుతూ. ఫిబ్రవరి 7న తమ ఆకాంక్షను చాటుదామని తెలిపారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో ని నిర్వహించనున్న లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమంతో కుట్రలని ఛేదిస్తామని హెచ్చరించారు. ఉద్యమిస్తున్న మందకృష్ణకు మనమంతా అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ ప్రజాస్వామిక ఆకాంక్ష కార్యరూపంలోకి వచ్చేంతవరకు మిశ్రమించవద్దన్నారు. లక్ష డబ్బులు వెయ్యి గొంతులు కార్యక్రమానికి ప్రతి గ్రామంలో ఉండే మాదిగ కుటుంబం నుండి ఇంటికి ఒకరు చొప్పున డప్పులతో రావాలని మందకృష్ణ పిలుపుమేరకు ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందాం అని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వీరస్వామి మాదిగ ముప్పడి కృష్ణ రామరాజు చిన్న శేఖర్ డొక్కా లింగం, దున్న సురేష్, కిషోర్, దున్న భాస్కర్, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నుండి టిఆర్ఎస్ లో చేరిన గిరిజన నాయకులు



**ఫిబ్రవరి 3 మన వార్తా ప్రతినిధి.**
అమంగల్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డుకు చెందిన చంద్రన్ పల్లి పెద్దతండ చిన్న తండా శ్రీరామ్ నగర్ తండా కు చెందిన బిజెపి కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున ఆమనగల్ జడ్పిటిసి అనురాధ పత్య నాయక్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది బిఆర్ఎస్ పార్టీ గిరిజనులకు ఎప్పుడు అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చెప్పడం జరిగింది గతంలో ఎల్ హెచ్ పి ఎస్ మా తండాలో మా రాజ్యం ఉన్న డిమాండ్ ని కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 800 గ్రామపంచాయతీలు ఉన్న గ్రామ పంచాయతీలను మా తండాలో మా రాజ్యం డిమాండ్ మేరకు 1200 గ్రామపంచాయతీ చేసిన ఘనత కేసిఆర్ కి దక్కిందని జయపాల్ యాదవ్ చెప్పడం జరిగింది . అదేవిధంగా ఆమనగల్ నడిబొట్టులో రెండు కోట్ల 50 లక్షలు నిధులతో సేవాలాల్ గిరిజన భవన్ నిర్మించిన ఘనత కేసిఆర్కే దక్కిందని అదేవిధంగా హైదరాబాద్ బంజారాహిల్స్ లో రెండెకరాలలో సేవలల్ విగ్రహాన్ని విగ్రహం సేవలల్ భవన నిర్మించిన ఘనత కేసిఆర్ కి దక్కిందని జైపాల్ చెప్పడం జరిగింది ఇలా చెప్పకుండా పోతే కళ్యాణ లక్ష్మి పుట్టిందే గిరిజన తండాలోఅని చెప్పడం జరిగింది పార్టిల్లో చేరిన వారికి స్వాగతం చెపుతూ ఇతర పార్టీల వారు ఎవరిని ఎవరిని ఇబ్బందులు పెట్టినా కలిసికట్టుగా మిమ్మల్ని కాపాడుకుంటామని చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు పత్య నాయక్ చుక్క నిరంజన్ గౌడ్ ఎంగలి రఘు బాలస్వామి యూత్ అధ్యక్షులు వడ్డే వెంకటేష్ గణేష్ వరికుప్పల ఏఎంసీ మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్ మాజీ ఎంపీటీసీ కుమార్ మాజీ సర్పంచ్ సోనా శ్రీను నాయక్, హేమ్లా నాయక్,జటవత్.కుమార్ కుమార్, జటవత్ పంతునాయక్, నిరంజన్, జైపాల్, శ్రీకాంత్, శ్రీను, గోపాల్, మల్లేష్, సోమ్లా, లస్కర్,, రవి, రాము, సందీప్, దేశ్య, విజయ, జ్యోతి, కవిత, సాలి, శాంతి, లక్ష్మి, దస్లీ, రజిత, సక్రి, రాజు, రామచందర్, బాల్య, జగన్, దేవి, రమేష్, కమల, సక్రు, లాలి, బిఆర్ఎస్ నాయకులు గ్రామ నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు..



**-మార్కెట్ చైర్పర్సన్ స్వప్న సదానందం...**
**జమ్మికుంట, ఫిబ్రవరి 03( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో సోమవారం పత్తి ధర 7170 పలికింది. మార్కెట్ యార్డుకు 13 వాహనాలలో 77 క్వింటాల విడి పత్తిని రైతులు అమ్మకానికి తీసుకొని రాగా గరిష్ట ధర రూ. 7170, కనిష్ట ధర రూ .6900 పలికింది. వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. క్రయ విక్రయాలను, మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్నా సదానందం, వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి,మార్కెట్ కార్యదర్శి మల్లేశం, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ స్వప్నా మాట్లాడుతూ జమ్మికుంట మార్కెట్ పరిది లోని రైతుసోదరులు మీరు పండించిన పత్తిని నేరుగా మార్కెట్ యార్డ్ కి తీసుకొని వచ్చి అధిక ధరకు అమ్ముకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. సీసీఐ వారికి అమ్ముకొనే రైతులు మీ వెంట ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, తీసుకొని వచ్చి జమ్మికుంట పరిధిలో వున్నా సీసీఐ కి కేటాయించిన (08) జిన్నింగ్ మిల్లు లో అమ్ముకోగలరని చెప్పారు. రైతులకు మార్కెట్ యార్డ్ లో ఏ ధర పలికిందో మిల్లులలో వద్ద కూడ అదే ధరలు ఉండేలా చూడాలి తేడా వస్తె తమ ద్రుష్టి కి తీసుకొని రావాలని అన్నారు. తేడా వస్తే మిల్లుల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రైతులు పండించిన పత్తిని నీళ్లు చల్లకుండా తేమ శాతం తక్కువ వచ్చే ల తీసుకొని వస్తే మంచి ధర లభిస్తుందని మార్కెట్ ఛైర్పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం సూచించారు. వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, డైరెక్టర్ లు మరియు కార్యదర్శి మల్లేశం, మార్కెట్ సిబ్బంది, అర్తి మరియు ఖరుదు దారులు,గుమస్తాలు, హమాలి, దాడువై కార్మికులు తదితరులు పాల్గొన్నారు.